**Hall Ticket Number**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

**Q.B.No. 8 7 3 2 1 4**

**Booklet Code : D**

**Marks : 100**

**Time : 120 minutes**

**3TT2**

**Signature of the Candidate**

**Signature of the Invigilator**

## అభ్యర్థికి సూచనలు

**(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా పరిశీలించవలెను)**

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను గురించి, దయచేసి OMR పత్రము మీద ఇవ్వబడిన సూచనలు చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన OMR పత్రము మీద ముద్రించిన కోడ్ మరియు ప్రశ్నపత్రము కోడ్ ఒకటే అయినదో లేదో సరి చూసుకొనవలెను
3. **ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజీ మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D) (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-100), (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నయెడల, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రంను పొందగలరు.**
4. ఎలక్ట్రానిక్ పరికరాలు - సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్ష హాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైననూ ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు ¼ మార్కులను పొందిన మార్కుల నుండి తగ్గించబడును.**
6. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబు లేదా అత్యంత ఖచ్చితమైన జవాబుకు అనుగుణంగా OMR పత్రములోని తగిన (1), (2), (3) లేదా (4) సర్కిల్స్‌ను పూర్తిగా నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో పూరించాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించిన యెడల అట్టి ప్రశ్నలను నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము మార్చుట నిషేధము.
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లునప్పుడు OMR పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి. లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

**This Booklet consists of 13 Pages for 100 Questions + 2 Pages of Rough Work + 1 Title Page i.e. Total 16 Pages.**

## SPACE FOR ROUGH WORK

**3TT2** **Booklet Code D**

**Time : 2 Hours** **Marks : 100**

**Instructions :**

i) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు. ప్రతి తప్పు సమాధానానికి ¼ మార్కు తగ్గించబడును.

ii) దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె **1, 2, 3** లేక **4** వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్న సంఖ్యకు ఎదురుగా గల సంబంధిత వృత్తమును నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో నింపవలెను.

---

1. సరికాని జంటలను గుర్తించండి.
   a) ఆదికవి నన్నయ మీద పరిశోధన చేసినవారు అమరేశం రాజేశ్వరశర్మ
   b) ఆంధ్ర శతక సాహిత్యంపై పరిశోధించినవారు కె. గోపాలకృష్ణారావు
   c) తెలుగులో యాత్రచరిత్రలపై పరిశోధించినవారు మచ్చా హరిదాసు
   d) వచన వాఙ్మయంపై పరిశోధించినవారు వేటూరి ఆనందమూర్తి

   (1) b, c (2) a, c (3) a, b (4) a, d

2. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | మారన | i) | ఎన్. గోపి |
| b) | తిక్కన | ii) | హరి శివకుమార్ |
| c) | వేమన | iii) | జి.వి. సుబ్రహ్మణ్యం |
| d) | కేతన | iv) | కేతవరపు రామకోటిశాస్త్రి |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iii | iv | i | ii |
| (2) | iv | i | ii | iii |
| (3) | iv | ii | i | iii |
| (4) | iii | iv | ii | i |

3. తెలుగులో గజల్‌ను మొదటిసారిగ ప్రవేశపెట్టినవారు
   (1) దాశరథి కృష్ణమాచార్యులు (2) సింగిరెడ్డి నారాయణరెడ్డి
   (3) దువ్వూరి రామిరెడ్డి (4) మసన చెన్నప్ప

4. రుబాయిల సంపుటాలను విస్తారంగా వెలువరించినవారు
   (1) తిరుమల శ్రీనివాసాచార్యులు (2) పెన్నా శివరామకృష్ణ
   (3) ఇరివెంటి కృష్ణమూర్తి (4) నాగభైరవ కోటేశ్వరరావు

5. ఈ కింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | శీలా వీర్రాజు | i) | వెట్టిమాదిగ |
| b) | సురవరం ప్రతాపరెడ్డి | ii) | గాలివాన |
| c) | భాగ్యరెడ్డి వర్మ | iii) | మైనా |
| d) | పాలగుమ్మి పద్మరాజు | iv) | వింతవిడాకులు |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | ii | i | iv | iii |
| (2) | i | iv | iii | ii |
| (3) | ii | iii | iv | i |
| (4) | iii | iv | i | ii |

6. 'కథానిక' ప్రస్తావన తెచ్చిన ఆదిగ్రంథం.
   (1) మార్కండేయ పురాణం (2) పద్మ పురాణం
   (3) ఐతరేయ బ్రాహ్మణం (4) అగ్ని పురాణం

7. ఈ క్రింది వాటిని జతపరచండి.
   a) ఓ పూవు పూసింది i) కరుణ కుమార
   b) భోగిరలోయ ii) విశ్వనాథ సత్యనారాయణ
   c) ముగ్గురు బిచ్చగాళ్ళు iii) అడవి బాపిరాజు
   d) బిల్లల మొలతాడు iv) చలం

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | ii | i | iii | iv |
| (2) | iv | iii | ii | i |
| (3) | i | ii | iii | iv |
| (4) | iv | i | ii | iii |

8. ఈ క్రింది వాటిని జతపరచండి.
   a) కాశీనాధుని నాగేశ్వరరావు i) గోల్కొండ పత్రిక
   b) ముట్నూరి కృష్ణారావు ii) ఆంధ్ర పత్రిక
   c) సురవరం ప్రతాపరెడ్డి iii) ఆముద్రిత గ్రంథ చింతామణి
   d) పూండ్ల రామకృష్ణయ్య iv) కృష్ణా పత్రిక

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | ii | iv | i | iii |
| (2) | iii | ii | iv | i |
| (3) | iii | i | iv | ii |
| (4) | iv | ii | i | iii |

9. సరికాని వాటిని గుర్తించండి.
   a) రుబాయీల సంకలనం జ్వాలాలేఖిని b) నానీల సంకలనం సల్లాపం
   c) గజల్ సంకలనం ఎండపొడ d) హైకూల సంకలనం బాల్చీలో చంద్రోదయం
   (1) a, b (2) b, c (3) c, d (4) d, a

10. సుదీర్ఘకాలం పత్రికల్లో "కాలం" శీర్షికను నిర్వహించినవారు
   (1) యద్దనపూడి సులోచనారాణి (2) మాలతీ చందూర్
   (3) కె.వి. కృష్ణకుమారి (4) కాత్యాయని విద్మహే

11. వచన కవిత్వ స్వరూపంపై వాదప్రతివాదాలు జరిపి పుస్తకంగా వెలువరించినవారు
   (1) చేకూరి రామారావు-కోవెల సంపత్కుమార (2) కోవెల సుప్రసన్నాచార్య-చేకూరి రామారావు
   (3) పేర్వారం జగన్నాథం-అనుమాండ్ల భూమయ్య (4) అద్దేపల్లి రామ్మోహనరావు-అఫ్సర్

12. 'ముసలమ్మ మరణము' కథ ఏ గ్రంథం నుండి కట్టమంచివారు గ్రహించారు
   (1) రాయలసీమ చరిత్రము (2) అనంతపుర చరిత్రము
   (3) ఆంధ్రకవి తరంగిణి (4) నవ్యాంధ్ర సాహిత్య వీధులు

13. గురజాడవారి మొట్టమొదటి గేయము
(1) తోకచుక్క (2) కాసులు (3) డామన్ పిథియస్ (4) పూర్ణమ్మ

14. క్రింది కవిత్వవాదాలను కాలక్రమానుసారంగా గుర్తించండి.
A) స్త్రీవాద కవిత్వం B) మైనారిటీవాద కవిత్వం
C) దిగంబర కవిత్వం D) దళితవాద కవిత్వం
(1) B, D, C, A (2) C, A, D, B (3) D, C, B, A (4) C, B, A, D

15. 'భావ కవిత్వం' అని తొలిసారిగా వ్యవహరించినవారు
(1) కట్టమంచి రామలింగారెడ్డి (2) కురుగంటి సీతారామయ్య
(3) విశ్వనాథ సత్యనారాయణ (4) గాడిచర్ల హరిసర్వోత్తమరావు

16. 'బిద్రోహి' గేయకర్త
(1) ఠాగూర్ (2) నజురుల్ ఇస్లాం
(3) మఖ్దూం మొహియుద్దీన్ (4) హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ

17. 'క్రింది కవితాపాదాలు ఏ కవిత్వవాదాలను ప్రతిపాదిస్తున్నాయి' జతపరచండి
A) 'వంటింటి గిన్నెలన్నింటిపైనా మానాన్న పేరే' i) బి.సి. వాదం
B) కన్నబిడ్డని సవతి కొడుకుగా చిత్రించింది చరిత్ర ii) స్త్రీ వాదం
C) అందుకే నాకు భోగం వేషాలంటే ఇష్టం iii) తెలంగాణవాదం
D) అయ్యోనివా నువ్వు అవ్వొనివా! iv) మైనారిటివాదం

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | ii | i | iii | iv |
| (2) | i | iv | ii | iii |
| (3) | i | ii | iv | iii |
| (4) | ii | iv | i | iii |

18. కింది కవితా సంపుటాలను సరైన కవితో జతపరచండి.
A) నెత్తుటి వెన్నెల I) వరవరరావు
B) కత్తిపాట II) నమ్ము
C) గోదావరి లోయ III) దామెర రాములు
D) భవిష్యత్తు చిత్రపటం IV) చెరబండ రాజు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | I | II | IV | III |
| (2) | III | IV | II | I |
| (3) | III | I | II | IV |
| (4) | I | III | II | IV |

19. 'విప్లవభావ ప్రచారానికి ఉద్దేశింపబడిన కావ్యోపన్యాసమే ఆయన కవిత' అని ఏ కవిని గురించి విమర్శకులు ప్రస్తావించారు.
(1) నిఖిలేశ్వర్ (2) జ్వాలాముఖి
(3) శ్రీశ్రీ (4) గద్దర్

20. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న ఇద్దరు సాహితీవేత్తలను గుర్తించండి.
   A) పాకాల యశోదారెడ్డి  B) శివారెడ్డి
   C) రంగనాయకమ్మ  D) ఓల్గా
   (1) B, D  (2) A, D  (3) B, C  (4) A, B

21. సాహిత్య అకాడమి అవార్డు పొందని కవితా సంకలనం
   (1) స్వప్నలిపి  (2) మహాప్రస్థానం
   (3) మోహనా! ఓ మోహనా!  (4) ఆంధ్రుల సాంఘిక చరిత్ర

22. శతక లక్షణాలలో ముఖ్యమైంది
   (1) వస్తువు  (2) భగవన్నివేదన  (3) స్వయం సమగ్రత  (4) సంఖ్యా నియమం

23. భక్త చింతామణి శతక కర్త
   (1) మండపాక పార్వతీశ్వరశాస్త్రి  (2) వడ్డాది సుబ్బారాయకవి
   (3) ముదిగొండ నాగవీరయ్యశాస్త్రి  (4) చదలవాడ జయరామశాస్త్రి

24. 'కావ్యమీమాంస' రచించినవారు
   (1) భట్టనాయకుడు  (2) మమ్మటుడు  (3) రాజశేఖరుడు  (4) రుద్రటుడు

25. దీపాలపిచ్చయ్య శాస్త్రి సంకలన గ్రంథం
   (1) చాటుపద్య మంజరి  (2) చాటుపద్య రత్నాకరం
   (3) చాటుపద్య రత్నావళి  (4) సూక్తిముక్తావళి

26. కవిజనాశ్రయం
   (1) సంకలన గ్రంథం  (2) ఛందో గ్రంథం
   (3) స్మృతి గ్రంథం  (4) ధర్మశాస్త్రం

27. "తెలుగునకున్న వ్యాకరణ దీపము చిన్నది..." అన్నవారు.
   (1) కొప్పరపు కవులు  (2) గుర్రం జాషువా
   (3) తిరుపతి వేంకట కవులు  (4) వేంకట రామకృష్ణ కవులు

28. 'నైషధ పారిజాతీయం' విశిష్టత
   (1) ద్వ్యర్థికావ్యం  (2) త్ర్యర్థికావ్యం  (3) శ్లేష ప్రబంధం  (4) ఆయుర్వేద గ్రంథం

29. శ్రీనాధుని హరవిలాసంలోని చిరుతొండనంబి కథకు మూలం
   (1) భోజరాజీయం  (2) కేయూరబాహుచరిత్ర
   (3) బసవపురాణం  (4) మార్కండేయపురాణం

30. 'దశరథరాజనందన చరిత్ర' కావ్యరచనా విశిష్టత
   (1) నిరోష్ఠ్య రచన  (2) ద్వ్యర్థి రచన  (3) సంవాద రచన  (4) శుద్ధాంధ్ర రచన

31. తెలుగులో తొలి వచనాలు
   (1) శ్రీవేంకటేశ్వర వచనాలు  (2) భవానీశంకర వచనాలు
   (3) లక్ష్మీవల్లభ వచనాలు  (4) సింహగిరి వచనాలు

32. 'ఇతిహాసం'
(1) విక్రమార్క చరిత్ర (2) భోజరాజీయం
(3) నవనాథ చరిత్ర (4) మహాభారతం

33. భారతదేశ భౌగోళిక వర్ణనలు గల పురాణం
(1) బ్రహ్మాండ పురాణం (2) బ్రహ్మ పురాణం
(3) భవిష్య పురాణం (4) అగ్ని పురాణం

34. అలంకారవాది
(1) భామహుడు (2) భట్టుమూర్తి (3) అభినవగుప్తుడు (4) ఆనందవర్ధనుడు

35. 'బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశిక' కర్త
(1) దువ్వూరి వెంకటరమణశాస్త్రి (2) దూసి రామమూర్తిశాస్త్రి
(3) వజ్ఝల చినసీతారామశాస్త్రి (4) కల్లూరి వెంకటరామశాస్త్రి

36. "సుకవీంద్ర బృంద రక్షకుడు"గా ప్రశంసింపబడిన కవి
(1) నన్నయ (2) తిక్కన
(3) శ్రీనాథుడు (4) తెనాలి రామకృష్ణకవి

37. 'శతక పరిణామం'పై తొలి విశ్లేషణ గ్రంథకర్త
(1) కె. గోపాల కృష్ణారావు (2) దివాకర్ల వేంకటావధాని
(3) ఇరివెంటి కృష్ణమూర్తి (4) వంగూరి సుబ్బారావు

38. 'ఆః!' అనే ప్రసిద్ధ మినీ కవితాకర్త
(1) కాళోజీ (2) శ్రీశ్రీ (3) ఆరుద్ర (4) సి. నారాయణరెడ్డి

39. 'గుణనిధికథ' గ్రహింపబడిన కావ్యమేది?
(1) హరవిలాసం (2) భీమేశ్వర పురాణం
(3) శివరాత్రి మహాత్మ్యం (4) కాశీఖండం

40. లక్షప్రతులు అమ్ముడుపోయిన నాటకం
(1) కన్యాశుల్కం (2) గయోపాఖ్యానం
(3) చింతామణి (4) పాండవోద్యోగం

41. 'యక్షగానం' అనే పదం మొదటగా కనిపించే పురాణం
(1) మార్కండేయ పురాణం (2) పద్మ పురాణం
(3) స్కాంద పురాణం (4) భీమేశ్వర పురాణం

42. ఈ క్రింది వానిలో సరియైన జంటలను గుర్తించండి.
a) రాజశేఖరచరిత్ర నామాంతరం వివేకవర్ధని
b) సోనాబాయిపరిణయకర్త నరహరి గోపాలకృష్ణమసెట్టి
c) రుద్రమదేవి నవలాకర్త ఒద్దిరాజు సీతారామచంద్రరావు
d) అమీర్, రాజేశ్వరి పాత్రలున్న నవల దైవమిచ్చిన భార్య
(1) b, c (2) c, d (3) a, c (4) b, a

43. ఈ క్రింది వానిలో సరికాని జంటలను గుర్తించండి.
    a) తెలుగులో తొలి హాస్యనవల గణపతిరాసిన దాసీకన్య
    b) ప్రజల మనిషిలోని ప్రధానపాత్రలు కంఠీరవం, దొడ్డికొమరయ్య
    c) పావని, శరతల్పం నవలలు రాసినవారు దాశరథి రంగాచార్య
    d) శాతవాహన రాజ్యవైభవాన్ని తెలిపే నవల గోనగన్నారెడ్డి
    (1) b, c (2) d, c (3) a, d (4) c, a

---

44. రాజశేఖరచరిత్ర కావ్యాన్ని రచించినవారు
    (1) కందుకూరి వీరేశలింగం (2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
    (3) మాదయగారి మల్లన (4) కావలి సోదరులు

---

45. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | వెల్లువలో పూచికపుల్లలు | i) | జి. కళ్యాణరావు |
| b) | అంటరానివసంతం | ii) | ప్రాణ్‌రావు |
| c) | నీబాంచెన్ కాల్మొక్త | iii) | భాస్కరభట్ల కృష్ణారావు |
| d) | మలగని బత్తి | iv) | ఇల్లిందల సరస్వతీదేవి |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iii | i | iv | ii |
| (2) | ii | iv | i | iii |
| (3) | iv | iii | ii | i |
| (4) | i | ii | iii | iv |

---

46. ఈ క్రింది వానిలో సరియైన జంటలను గుర్తించండి.
    a) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన కావ్యం 'హృదయనేత్రి'
    b) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన చారిత్రక నవల 'పురుషోత్తముడు'
    c) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన వచన కవితా సంకలనం 'కాలాన్ని నిద్రపోనివ్వను'
    d) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన ఆత్మకథ 'శతపత్రం'
    (1) a, b (2) c, d (3) a, c (4) c, b

---

47. ఈ క్రింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | ప్రజ్ఞాప్రభాకరం | i) | బూదరాజు రాధాకృష్ణ |
| b) | లోపలి మనిషి | ii) | ఆదిభట్ల నారాయణదాసు |
| c) | విన్నంత కన్నంత | iii) | వేటూరి ప్రభాకరశాస్త్రి |
| d) | నా ఎరుక | iv) | పి.వి. నరసింహారావు |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | ii | iii | iv | i |
| (2) | iv | ii | iii | i |
| (3) | iii | iv | i | ii |
| (4) | i | iii | ii | iv |

---

48. ఈ క్రింది వానిలో సరియైన జంటలను గుర్తించండి.
a) చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి జ్యోతిషగ్రంథం 'జాతకచర్య'
b) శ్రీపాదకృష్ణశాస్త్రి స్వీయచరిత్ర 'అనుభవాలు-జ్ఞాపకాలు'
c) ఉప్పల లక్ష్మణరావు ఆత్మకథ 'బతుకు పుస్తకం'
d) కుందుర్తి ఆంజనేయులు స్వీయచరిత్ర 'బతుకుమాట'

(1) a, c (2) b, a
(3) b, d (4) c, d

49. ఈ క్రింది వానిలో సరికాని జంటలను గుర్తించండి.
a) చిలుకూరి నారాయణరావు పండితారాధ్య చరిత్రకు సుదీర్ఘమైన పీఠిక రాశారు.
b) నేతాజి జీవితచరిత్రను పద్యకావ్యంగా మలచినవారు ఉండేలమాలకొండారెడ్డి.
c) 'అనంతం' పేరుతో శ్రీశ్రీ దీర్ఘకావ్యం రాశారు.
d) 'పాలేరు నుండి పద్మశ్రీ వరకు' పేరుతో బోయిభీమన్న వచనకవిత్వంలో జీవితచరిత్ర రాసుకున్నారు.

(1) c, d (2) a, b
(3) b, d (4) c, a

50. ఈ క్రింది వానిలో సరియైన జంటలను గుర్తించండి.
a) వెలుదండ ప్రభాకరామాత్య విమర్శన గ్రంథం 'ఆముక్తమాల్యదా పర్యాలోకనం'
b) తాపి ధర్మారావు మనుచరిత్రకు రాసిన వ్యాఖ్య హృదయోల్లాస వ్యాఖ్య
c) విశ్వనాథ సత్యనారాయణ రాసిన విమర్శన గ్రంథం 'తిక్కన కావ్యశిల్పం'
d) ఎస్వీ రామారావు పరిశోధన గ్రంథం 'తెలుగులో సాహిత్య విమర్శ అవతరణం - వికాసం'

(1) b, c (2) c, d
(3) a, d (4) d, b

51. ప్రామాణిక భాషారూపం అంటే,
(1) శిష్టుల వ్యవహారంలో వుండే భాషారూపాలు
(2) అత్యధిక సంఖ్యాకులు అర్థం చేసుకునే వ్యవహారరూపం
(3) సంస్కృత పదాలు, ప్రయోగం ఎక్కువగల భాషారూపం
(4) గ్రామీణ ప్రజలు, నిరక్షరాస్యులకు అర్థమయ్యే భాషారూపం

52. వ్యక్తికి వుండే వ్యవహారభాషా భేదాన్ని ఏవిధంగా పిలువవచ్చు.
(1) వైయక్తిక భాష (2) ప్రమాణ భాష
(3) ప్రాంతీయ భాష (4) మాండలిక భాష

53. పిల్లలపై ప్రభావాన్ని చూపే తొలిభాషారూపం
(1) పాఠశాల భాష (2) ఇంటి భాష
(3) పరిసరాల భాష (4) ప్రసార సాధనాల భాష

54. జతపరచండి.

A) అధికారభాషా చట్టం అమలు — I) 1966

B) తెలుగు అధికారభాషా చట్టం — II) 1950

C) తెలుగు అధికారభాషా సంఘం — III) 1988

D) అధికారభాషా సంవత్సరం — IV) 1974

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | II | I | IV | III |
| (2) | III | IV | I | II |
| (3) | IV | III | I | II |
| (4) | I | II | III | IV |

55. తెలుగు అకాడమి వ్యవస్థాపక దినోత్సవం

(1) ఆగష్టు 9, 1966 (2) ఆగష్టు 6, 1968

(3) జూలై 10, 1967 (4) జూలై 17, 1962

56. క్రింది వాక్యాలలో సరైన రెండింటిని గుర్తించండి.

A) 'పలుకు నుడికారమున కాంధ్ర భాష యండ్రు' - శ్రీనాథుడు

B) 'ఆంధ్రావళి మోదముంబొరయ' - ఎఱ్ఱన

C) 'తెలుగున రచియింపుమధిక ధీయుక్తిమెయిన్' - నన్నయ

D) 'ప్రాంశుప్రార్థన గీతమైన తెనుగుం బల్కున్ ప్రశంసించెదన్' - కృష్ణశాస్త్రి

(1) A, B (2) B, C (3) C, D (4) A, C

57. మదరాసులో తెలుగు ముద్రణాలయం నెలకొల్పబడిన సంవత్సరం

(1) 1806 (2) 1906 (3) 1798 (4) 1828

58. వ్యావహారిక భాషావాద సమర్థనకోసం 'తెలుగు' పత్రికను ఇంగ్లీషులో స్థాపించినవారు.

(1) గిడుగు ఆదినారాయణ (2) గిడుగు సీతాపతి

(3) గిడుగు రాజేశ్వరరావు (4) గిడుగు రామ్మూర్తి

59. తెలుగు ప్రాంతాన్ని నాలుగు భాషామండలాలుగా విభజించడానికి ఆధారం

(1) పర్యాయపద నిఘంటువు (2) జిల్లా వ్యావహారిక పదకోశాలు

(3) మాండలిక వృత్తిపదకోశాలు (4) సిపిబ్రౌన్ తెలుగు ఇంగ్లీషు నిఘంటువు

60. జతపరచండి.

a) మా గోఖలే — i) దక్షిణ మండలం

b) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి — ii) ఉత్తర మండలం

c) నామిని సుబ్రహ్మణ్యం — iii) మధ్య మండలం

d) పి. యశోదారెడ్డి — iv) పూర్వ మండలం

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iii | i | ii | iv |
| (2) | iv | iii | i | ii |
| (3) | ii | i | iii | iv |
| (4) | i | ii | iv | iii |

61. ఉభయోష్ఠ్యానునాసికాక్షరం
(1) బ (2) వ (3) ప (4) మ

62. ఉచ్చారణకు తక్కువ ప్రాణవాయువు వ్యయమయ్యేది
(1) ద్విత్వాక్షరం (2) సంయుక్తాక్షరం
(3) అల్పప్రాణం (4) మహాప్రాణం

63. క్ష్యానిఫారం అనగా
(1) వేషధారణ భేదం (2) ఉచ్చారణ భేదం (3) లిపి భేదం (4) శిల్పకళా భేదం

64. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | అర్థవిపరిణామం | i) | భద్రిరాజు కృష్ణమూర్తి |
| b) | వాక్యం | ii) | పియస్ సుబ్రహ్మణ్యం |
| c) | క్రియలు | iii) | జియన్ రెడ్డి |
| d) | ద్రావిడ ధ్వనులు | iv) | చేకూరి రామారావు |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iv | i | iii | ii |
| (2) | iii | iv | i | ii |
| (3) | ii | i | iv | iii |
| (4) | i | ii | iii | iv |

65. సరియైన వాటిని గుర్తించండి.
a) సాపాటు కన్నడం నుండి వచ్చిన పదం
b) కిచిడీ మరాఠీ నుండి వచ్చిన పదం
c) అన్నం సంస్కృతం నుండి వచ్చిన పదం
d) చపాతి మరాఠీ నుండి వచ్చిన పదం
(1) a, c (2) c, d (3) a, b (4) b, c

66. "ఆంధ్రపత్రిక యెక్కడ అమ్ముతారో - ఆంధ్రప్రభ కూడ అక్కడే అమ్ముతారు" - ఛందస్సు
(1) తేటగీతి (2) ఆటవెలది (3) మధ్యాక్కర (4) కందం

67. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A) | బి. రామరాజు | I) | కాటమరాజు కథలు |
| B) | తంగిరాల వెంకట సుబ్బారావు | II) | దక్షిణదేశ భాషాసారస్వతములు |
| C) | కోరాడ రామకృష్ణయ్య | III) | గోడమీద బొమ్మ |
| D) | వెలగా వెంకటప్పయ్య | IV) | త్రివేణి |

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | IV | II | I | III |
| (2) | II | IV | III | I |
| (3) | IV | I | II | III |
| (4) | I | II | III | IV |

68. తెలుగుదేశంలో ఉండే సుమారు వంద క్రీడలను గుర్తించిన పరిశోధకులు
(1) సురవరం ప్రతాపరెడ్డి (2) నాయని కృష్ణకుమారి
(3) నేదునూరి గంగాధరం (4) బిరుదురాజు రామరాజు

69. 'Folktales of Andhrapradesh' సంకలనకర్త
(1) కె. సుమతి (2) రావి ప్రేమలత (3) బి. రామరాజు (4) స్టిత్ థామ్సన్

70. 'అర్థ స్పష్టతలేని రూపకం, లేక రూపక సముదాయం' అని దేనిని వ్యవహరిస్తున్నారు.
(1) అద్భుత కథ (2) తాత్త్విక గేయం
(3) పొడుపు కథ (4) సామెత

71. 'కస్తూరి రంగరంగా నాయన్న కావేటి రంగరంగా' ..... కథాగేయం ఎవరి గురించి వర్ణిస్తుంది?
(1) శ్రీకృష్ణుడు (2) శ్రీరాముడు (3) శ్రీమహావిష్ణువు (4) శివుడు

ఈ క్రింది గద్యభాగాన్ని చదివి **72-76** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిజేసిన దానికన్నా సికెయం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిజేయడం తనకెక్కువ తృప్తికలిగించిందని కొత్తపల్లి జయశంకర్‌గారు అన్నారు. వారు మన్మోహన్‌సింగ్‌తో కలిసి విద్యారంగంలో పనిజేసిన ఆర్థికశాస్త్రవేత్త. కె. వెంకటరామయ్య, జాఫర్ నిజాంలో తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా ఆ విశ్వవిద్యాలయాభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారు.

తెలంగాణను స్వప్నించి, శ్వాసించి ఆకల సార్థకమయ్యే కొద్దికాలానికి ముందే అస్తమించినారు. తెలంగాణ అస్తిత్వ భావన మరింతగా బలపడడం కోసం భావజాల వ్యాప్తి, ఆందోళన, సమాచార విశ్లేషణ, రాజకీయ ప్రక్రియ అనే మార్గాల్లో ఉద్యమం నిర్వహించారు జయశంకర్‌గారు.

జయశంకర్‌గారు వివాహం చేసుకోకుండా ఉండి తమ నెలజీతమంతా ప్రజా ఉద్యమాలకై ఖర్చుపెట్టారు. సహనం, స్థిరచిత్తం, సిద్ధాంతం అనే ఈ మూడు యువతరం జయశంకర్ గారి నుండి నేర్చుకోవలసిన సుగుణాలు. వారు 1934 ఆగష్టు 6న పూర్వవరంగల్లు జిల్లాలోని అక్కంపేట గ్రామంలో జన్మించి, 2011 జూన్ 21న పరమపదించారు.

72. కొత్తపల్లి జయశంకర్ పుట్టిన స్థలం
(1) అక్కంపేట (2) ఆత్మకూరు
(3) వరంగల్లు (4) హనుమకొండ

73. కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సాధన కోసం ఎంచుకొన్న మార్గం
(1) కేంద్ర మంత్రులను ఒప్పించుట (2) భావజాల వ్యాప్తిచేయుట
(3) ఉద్యమంకోసం ఆర్థికవనరులను సమకూర్చుట (4) ఐక్యరాజ్య సమితిలో వాదించుట

74. సరియైన దానిని గుర్తించండి.
a) కాకతీయ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులైన వారిలో కె. వెంకటరామయ్య కె. జయశంకర్‌లు ఉన్నారు.
b) కాకతీయ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులైన వారిలో జి. రామిరెడ్డి కె. జయశంకర్‌లు ఉన్నారు.
c) కాకతీయ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులైన వారిలో జాఫర్‌నిజాం జి. రామిరెడ్డి ఉన్నారు.
d) కాకతీయ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులైన వారిలో కె. వెంకటరామయ్య, జాఫర్‌నిజాం, జయశంకర్‌లు ఉన్నారు.
(1) a, b (2) b, c (3) a, d (4) c, d

75. జయశంకర్‌గారు ఎప్పుడు నిర్యాణం చెందినారు.
(1) తెలంగాణ ఏర్పడడానికి మూడేండ్ల ముందు
(2) తెలంగాణ మలి ఉద్యమదశ ప్రారంభానికి ముందు
(3) తెలంగాణ రావడానికి ఆలస్యమైనందున
(4) 2012 జూన్ 21 న

---

76. జయశంకర్ నుండి యువతరం నేర్చుకోవలసింది.
(1) స్థిరచిత్తం, సిద్ధాంతం (2) ఉన్నతచదువులు ఉన్నతోద్యోగాలు
(3) సిద్ధాంతం కోసం ప్రాణత్యాగం, సహనం (4) నైతిక విలువలు, ఆర్థిక క్రమశిక్షణ

---

ఈ క్రింది పద్యాన్ని చదివి **77-81** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

"సిరికింజెప్పడు శంఖచక్రయుగముం జేదోయి సంధింపఁడే
పరివారంబును జీరఁడభ్రగపతిం బన్నింపఁడాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివాద ప్రోత్థిత శ్రీకుచో
పరి చేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై"

77. పై పద్య కర్త,
(1) పోతన (2) శ్రీనాథుడు (3) నాచన సోమన (4) తిక్కన

---

78. పై పద్యంలోని ప్రధాన విషయం
(1) భక్తిభావం (2) సంరక్షణ (3) అన్వేషణ (4) నిరాసక్తత

---

79. 'అభ్రగపతి' ఎవరు
(1) హయము (2) గరుత్మంతుడు (3) హంస (4) మహిషము

---

80. 'చేలాంచలము' సమాసం పేరు
(1) తృతీయా తత్పురుషం (2) షష్ఠీ తత్పురుషం
(3) విశేషణ పూర్వపద కర్మధారయము (4) ద్వితీయా తత్పురుషం

---

81. ఈ పద్యం ఏ స్కంధంలోనిది
(1) ద్వితీయ (2) తృతీయ (3) సప్తమ (4) అష్టమ

---

82. జతపరచండి.
A) రాతిబొమ్మల్లోనా కొలువైన శివుడా... I) దరువు ఎల్లన్న
B) ఆంధ్రా దోపిడి చూసీ అగ్గిపిడుగులైన... II) గూడ అంజయ్య
C) మర్లబడ్డ గానమా తిరగబడ్డ రాగమా... III) మిట్టపల్లి సురేందర్
D) పుడితొక్కడి సత్తెరెండు... IV) గద్దర్

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | III | I | IV | II |
| (2) | I | IV | II | III |
| (3) | III | IV | II | I |
| (4) | I | IV | III | II |

---

83. "తెలుగు మాటలనంగవలదు వేదముల కొలదియకాచూడు" అన్నదెవరు?
(1) పాల్కురికి సోమన (2) వానమామలై
(3) తుమ్మల సీతారామమూర్తి (4) పురిపండా అప్పలస్వామి

84. "దివిలో ఊగే విహంగాన్ని భువిలో పాకే పురుగు బంధిస్తుంది" అని స్వేచ్ఛాగానం వినిపించిన కవి
(1) ఇస్మాయిల్ (2) కృష్ణశాస్త్రి
(3) శేషేంద్రశర్మ (4) మాదిరాజు రంగారావు

85. క్రింది కవులను కాలక్రమానుసారంగా వరుసను నిర్ధారించండి.
A) ఆరుద్ర B) దాశరథి C) తిలక్ D) శ్రీశ్రీ
(1) B, C, A, D (2) D, A, C, B (3) C, D, B, A (4) B, D, A, C

86. 'మన్‌మోహన్ సహాయ' కలం పేరు
(1) పఠాభి (2) నగ్నముని (3) భైరవయ్య (4) మహాస్వప్న

87. 'ఆర్య వ్యవహారంబుల దృష్టంబుగ్రాహ్యంబు' అని సూత్రీకరించినవారు
(1) విమర్శకుడు (2) తార్కికుడు (3) భాషాశాస్త్రవేత్త (4) వ్యాకర్త

88. తాలవ్యీకరణ మనగా
(1) ఒక అక్షరంలోపించినపుడు దాని ముందు స్వరం దీర్ఘంకావడం
(2) రెండు అక్షరాలు కలిసి ద్విత్వంగా పరిణమించడం
(3) కకారం చకారంగా మారడం
(4) చకారం స్థానంలో కకారం నిలువడం

89. బెంగాలీ, పంజాబీ భాషలు ఈ కుటుంబానికి చెందినవి
(1) ఇండో ఆర్యన్ భాషా కుటుంబం (2) టిబెటో బర్మన్ భాషా కుటుంబం
(3) ఆస్ట్రో ఏషియాటిక్ భాషా కుటుంబం (4) ద్రావిడ భాషా కుటుంబం

90. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | అష్టాధ్యాయి | i) | నిఘంటువు |
| b) | నిరుక్తమ్ | ii) | ఏకాశ్వాసకావ్యం |
| c) | కిరాతార్జునీయమ్ | iii) | వ్యాకరణం |
| d) | మేఘసందేశం | iv) | మహాకావ్యం |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | i | iii | ii | iv |
| (2) | iii | i | iv | ii |
| (3) | iv | iii | ii | i |
| (4) | ii | iv | iii | i |

91. శబ్దానికి, అది ఇచ్చే అర్థానికి గల సంబంధం
(1) కృత్రిమం (2) ఉత్పాదకత (3) ద్వైవిధ్యం (4) ప్రేరణ దూరత

92. వ్యాకరణాంశాలను బట్టి భాషలను వర్గీకరించు పద్ధతి
(1) భౌగోళిక వర్గీకరణ (2) లక్ష్యాశ్రిత వర్గీకరణ
(3) రూపాశ్రిత వర్గీకరణ (4) జాత్యాశ్రిత వర్గీకరణ

93. బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ భాషల పరిశోధనకు సంపాదకునిగా నియమించిన వ్యక్తి
    (1) భద్రిరాజు కృష్ణమూర్తి (2) జార్జ్ గ్రియర్‌సన్
    (3) గిడుగు రామ్మూర్తి (4) సునీతికుమార్ ఛటర్జీ

94. తాళం చెవిలోని 'చెవి'
    (1) గోండీ పదం (2) ద్రావిడ పదం
    (3) అచ్చతెనుగు పదం (4) పోర్చుగీసు పదం

95. 'త్రిపిటకాలు' ఈ భాషలోనివి
    (1) నేపాలి (2) సంతాలీ
    (3) పాళీ (4) ఘూర్జర

96. ప్రాఙ్నన్నయయుగ శాసనభాషపై పరిశోధించినవారు
    (1) భద్రిరాజు కృష్ణమూర్తి (2) బూదరాజు రాధాకృష్ణ
    (3) గంటి జోగి సోమయాజి (4) రవ్వా శ్రీహరి

97. శాసనాల్లో అరుదుగా కనిపించే క్రియారూపాలు
    (1) సమాపక క్రియ (2) భూతకాలిక క్రియ
    (3) వర్తమాన క్రియ (4) భవిష్యత్ క్రియ

98. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A) | పానుగంటి | I) | ఆధునికాంధ్ర వచన రచన |
| B) | జయంతి రామయ్య | II) | The Grahmya Controversy |
| C) | గురజాడ | III) | A defence of literary Telugu |
| D) | పి. సూరిశాస్త్రి | IV) | గ్రామ్యవాద విమర్శనము |

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | IV | III | I | II |
| (2) | II | I | III | IV |
| (3) | IV | II | I | III |
| (4) | III | II | IV | I |

99. వ్యావహారిక భాషను మొట్టమొదటిసారిగా పత్రికల్లో ప్రవేశపెట్టినవారు
    (1) ముట్నూరి కృష్ణారావు (2) గిడుగు రామమూర్తి
    (3) తాపీధర్మారావు (4) నార్ల వెంకటేశ్వరరావు

100. నాటకంలో 'పాత్రోచితభాష'ను ప్రవేశపెట్టినవారు.
    (1) కాళ్ళకూరి నారాయణరావు (2) గిడుగు రాంమూర్తి
    (3) కొమర్రాజు లక్ష్మణరావు (4) వేదం వేంకటరాయ శాస్త్రి

## SPACE FOR ROUGH WORK